1910 నవంబరు
26, 27, 28

కంభమెట్టి వెంకట రంగయ్యగారు

శ్రీ 1910 సం॥ [illegible] 26-27-28

(ప్ర. [illegible]

కవృతరం

కంభమెట్టి వెంకట రంగయ్య

[illegible]

[illegible]

[illegible] Chinna Kamayya Chowdary
[illegible] Ashramam
Idurupalli

ప్రథమ కమ్మ మహాజనసభ. 1910

కౌతవరం, కృష్ణాజిల్లా

(నవంబరు 26, 27, 28)

అగ్రాసనాధిపతులగు

శ్రీయుతులు [illegible]మనేని వేంకట రంగయ్యగారి ఉపన్యాసము.

కృష్ణాస్వదేశి ముద్రాక్షరశాల,

మచిలీపట్టణము.

ప్రథమ కమ్మ మహాజనసభ. ౧౯౧౦.

సభాధ్యక్షులగు కంఠమనేని వేంకటరంగయ్యగారి ప్రారంభోపన్యాసము.

ఆహ్వానసభ్యులారా! ప్రతినిధులారా! మహాజనులారా!

నేడు మనమందరమిచట సమావేశమగుటకు గారణమెట్టిదో మీకెల్లవిదితమేగదా! సన్మాన సంఘాధ్యక్షులగు మ. రా. రా. హనుమోరు రామస్వామిగారిపుడు చదివిన యుపన్యాసమునుబట్టి యీ సభా వృత్తాంతమంతయు మనకు మరింత విపులముగా తెలియవచ్చినది. ఆహ్వాన సంఘమువారి తరఫున ఆయన మనకిప్పుడు ఉదారపూర్వకముగా నొసంగిన సుస్వాగతమును మీయనుజ్ఞవడసి మీయందరి పక్షమున నేను హృదయపూర్వక వందనములతో స్వీకరించుచున్నాను.

ఈమహాసభకు అధ్యక్షులుగ నుండదగిన మహనీయులు నాకంటె సర్వవిధముల నెక్కుడు యర్హతగలవారెందరో మన సంఘమునందు గలరు. అయిన నాహ్వానసంఘమువారు నాకీయాసనము నొసంగుటకు గారణము లేకపోలేదని నానమ్మకము వారికి నాయందుగల యవ్యాజానురాగమేగాని వేఱొండుగాదు. ఈవిషయమునుగూర్చి మొట్టమొదట నేను నాకు

వ్రాసినపుడు ఇంచుకభయసందేహములతో వెనుకదీసితినిగాని పిదప బంపిన తంతివార్తప్రకారము మీయాజ్ఞకు బద్ధుడగావలసివచ్చెను. ఈయున్నతపదవి నాజీవితమునందొక సుప్రసిద్ధమగు నూతనశకము నారంభించుచున్నది. ఇందుచే నాకుగల్గిన సంతోషోద్రేకములను తెల్పుటకు మనఃపూర్వకమైన కృతజ్ఞతా వందనములుదప్ప వేరొక మార్గము గాన్పించుటలేదు.

మహాజనసభలు

శ్రేష్ఠులైన ప్రజాప్రముఖులందరు సర్వత్ర నొకచోట చేరి దేశకాల పాత్రా నుసరంబులగు ప్రజాధర్మములను నిర్ధారణ చేసికొనవలయును. లోకవ్యవహారమునకది యత్యవసరము. మనపూర్వులీ రహస్యమును గ్రహించియే తీర్థయాత్రలు, నదీపుష్కరములు, సముద్రస్నానములు మొదలగువాని నేర్పాటుచేసిరి. ఇవియే మనజాతీయ సమావేశపద్ధతులు. ఇందుకొన్ని దేశమునకును కొన్ని రాష్ట్రమునకును మరికొన్ని మండలమునకును సంబంధించియున్నవి. అవియేయిప్పుడు కాలానుసారముగా దేశీయమహాజనసభ రాజధాని సభలు జిల్లాసభలుగా మారిపోయినవి. ఒకప్పుడు మహోన్నత స్థానమందున్న మనదేశము కాలచక్ర సంచారమునుబట్టి యిపుడు సర్వవిధముల నధోగతిపాలై యున్నది- దీని పునరుద్ధానమునకు దోడ్పడుట ప్రజానాయకుల విధాయకము- అట్టికార్యమునకీసభలు ముఖ్యసాధనములు. ప్రతిదేశమందు నిట్టిసమావేశములు గలవు. సృష్టిలోని మానవకోటి యొక్క అభ్యున్నతికై మరికొన్ని ప్రయత్నములు జరుగుచున్నవి. ఇందు లోకములోని సర్వదేశములవారును సర్వజాతులవారును చేరియుందురు. ఇదియే విశ్వమహాజన సమావేశము.

[illegible] మహాత్మ్యమునందు మరికొన్ని సంఘములవారు వేరువేరుగా సభలు గావించుకొనుచున్నారు. అందు ముఖ్యులు విశ్వబ్రాహ్మణులు క్షత్రియులు వైశ్యులు మొదలగువారు వీరుగాక మరికొన్ని శాఖాజాతులవారుకూడగలరు. వీరుదమతమ సంఘాభివృద్ధికై యుచితరీతుల బాటుపడుచున్నారు మన యీసమావేశము గూడ నిట్టివానిలోనే గలియుచున్నది. ఏసంఘమునకాసంఘము ఇట్లు విడివిడిగా చీలిపోవుట జాతీయైకమత్యమునకు అరిష్టదాయకమని గొందరి యభిప్రాయము. నేనీవిషయమునందు వారితో నేకీభవింపజాలను. ఏలయన, జాతియన్న నొక మానవశరీరమువంటిది. అందలి వివిధసంఘములును దానికవయవములు ఒకశరీరముయొక్క ప్రతి అవయవమును ఆరోగ్యవంతముగను దృఢవంతముగ నున్న యెడల నాశరీరమంతెల్ల నీలక్షణములు గలవని చెప్పవచ్చును గదా! ఒకగ్రామములోని ప్రతివాడును తన కుటుంబమును బాగుచేసికొనినచో ఆగ్రామమంతయు బాగుపడినదని చెప్పవచ్చును. అట్లే యొకజాతిలో నంతర్భాగములైన పలుసంఘములు విడివిడిగా దోషరహితములైనచో దానిఫలితమంతయు జాతికే చెందుచున్నది.

సంఘవ్యవహారములను జక్కబెట్టుకొనుటకు ఒక్కనియమభిప్రాయము పనికిరాదు. మనసంఘమునందు [illegible] లోపములుగలవు. వానిని గూర్చి యిక ముందు విన్నవించెదను. పలుకారణములచే శిథిలమగుచు పోవుచున్న స్వసంఘము నుద్ధరించుకొనుటకంటె పుణ్యకార్యమింకొకటి లేదు. శ్రమ ప్రయాసలకు వెనుదీయక శరీరకష్టమునకు భయపడక, మున్ముందుగా నీమహాకార్యమునకు బూనిన యీయాహ్వానసంఘమువారును ఈకొత్తవర గ్రామవాసులును మన సంఘముయొక్క

శాశ్వితకృతజ్ఞతకు బాత్రులై యున్నారు. వీరి యుద్యమమెంతయు శ్లాఘనీయము- అన్ని యోగ్యతలుకలిగిన శ్రీకోగం దైరెడ్డిగారి ప్రాంతములందుండి ప్రజలక్షేమమునకై మిక్కిలి పాటుపడుచునిట్టి సత్కార్యములకు దోడ్పడుచుండిరని వినుటకు మిగుల సంతోషముగా నున్నది. ఇంక నాయుపోద్ఘాతమును గట్టిపెట్టి సభలో జర్చింపవలసిన ప్రధానవిషయములను సంగ్రహముగా సూచించెదను.

రాజమరణము

సభ్యులారా! మనమిపుడు చల్లని బ్రిటిష్ కేతనము క్రింద హాయిగా కాలము గడుపుచున్నాము. వీరుమనలను రమారమినూటయేబది సంవత్సరములనుండిపాలించుచుండిరి. వీరివలనగలిగినమహోపకారము లిన్నియని చెప్పజాలను. ప్రజల దేహ ధన సంరక్షణ, ఇనుపదారులు తంతివార్తలు, పంటకాలువలు, రాజబాటలు తపాల. కచ్చేరీలు, న్యాయస్థానములు మున్నగు వాని ప్రయోజనములు మనకందరకు ననుభవేద్యములే గదా! ఇవిగాక పాశ్చాత్య విద్యాజ్ఞానమును వెదజల్లి మనకిట్టి సదూహాలను బుట్టించుచున్నారు. వీరికీమన దేశమొక్కటియే గాక భూమండలముచుట్టు వలసరాష్ట్రములు గలవు. ప్రపంచములోనికెల్ల నాగరికాగ్రగణ్యులని పేరుబొందినవారు వీరే అట్టి యీ బ్రిటిష్ సామ్రాజ్యమున కధినాథుడును నిత్యజనానురంజకుడును సత్ప్రభుండునగు శ్రీసప్తమ ఎడ్వర్డుగారీసంవత్సరము కొలది మాసముల క్రిందటనే మనదేశీయులనెల్ల దుఃఖ నిమగ్నులంగావించి దివికేగిరని జెప్పవలసి వచ్చినందుకు చింతిల్లుచున్నాడను. ఆయన మనలను పాలించినది స్వల్పకాలమేయైన ననేక మహోపకారముల నొనరించి ప్రజాక్షేమాభిలాషియై సర్వదావారి యాశీసులను

బొంగుచుండెను. తమతల్లిగారి ప్రసిద్ధ వాగ్దానము యొక్క పంచాశద్వార్షికోత్సవ సందర్భమున సెలవిచ్చినవాక్యములే మన యందు వారికిగల యభిమానమును వెల్లడించినవి. ఈయన హయాములోనే శ్రీమార్లీ మంత్రిగారి ప్రసిద్ధ సంస్కరణములు బయలుదేరి హిందూదేశపు బ్రిటిషు పరిపాలనకు వన్నె బెట్టుచున్నవి. ఈ రాజమరణముచే మనసంఘమునకు గల్గిన పరితాపమును వారియితులమైన మనమెల్ల ఈసభలో దెలియచేయ గోరుచున్నాను. ఈ మహాశయుని పేరిట విద్యావిషయిక ప్రతిష్ఠాపనలను స్థాపించి జనులయందున్న విద్యా విహీన దోషమును మాపుటయే యీసత్పరిపాలన యొక్క శాశ్వత జ్ఞాపకచిహ్నముగా నుండగలదని నాయభిప్రాయము.

రాజభక్తి-

మనకిపుడు రాజుగానున్న శ్రీ పంచమ జార్జిచక్రవర్తి గారు తమ ప్రియజనకుని మరణానంతరమున రాజ్యాధిపత్యమునకు వచ్చిరి. వీరుగూడ సుగుణ సంపదయందేమి, జనానురాగమునందేమి, తమ తండ్రిగారి కెంతమాత్రమును దీసిపోయినవారు కారు. వీరీనడుమ హిందూదేశపు ప్రజలకును ప్రభువులకును బంపిన సందేశమునుబట్టి వీరి యున్నతోద్దేశములు స్పష్టమగుచున్నవి. ఆప్రకారముగా మనలను జాలకాలము పరిపాలించుటకు సర్వేశ్వరుండు ఆయురారోగ్యముల నిచ్చి బ్రోచుగాత. వీరి సింహాసనమునందు మనకుగల వినయవిశ్వాసములను మీరందరొక తీర్మానరూపముగా దెలిజేయ గోరెదను.

ఇంతవరకు మనకు వైస్రాయిగానున్న మింటో ప్రభువుగారిపుడు స్వదేశమునకు బోవుచున్నారు. వీరిపరిపాలనా జ్ఞాపక చిహ్న

మొకటి అలహాబాదులో నిర్మింపబడ నున్నది. ఇందుకు మన యీ మోదమును దెలుపుచు మనకిక నూతన వైస్‌రాయిగానున్న హార్డింజి ప్రభువుగారికి మన సంతోషపూర్వక స్వాగతమొసంగ కోరుచు న్నాను-

విద్య.

మన దేశమునందు పూర్వము విద్యాప్రతిష్ఠాపనలు మిక్కిలి పవి త్రములుగా నుండెను. గురుశిష్య భావములు భక్తివాత్సల్యభూయి ష్ఠములు. అన్ని దానములలో జ్ఞానప్రదాయకమగు విద్యాదానమే సర్వోత్కృష్టమైనదని మనవారి సిద్ధాంతము. మహమ్మదీయులకుగూడ దీనియందు విశ్వాసముండెను. కావుననే మఠములకును మశీదుల కును విద్యాలయములను చేర్చియుంచిరి. హిందూ మహమ్మదీయ ప్రభువులీప్రతిష్ఠాపనలకు దగిన వసతులు నిర్మించిరి. ప్రజలకు జ్ఞానబోధ గావించుటయే ఈ మఠాధిపతుల కర్తవ్యము. విద్యాదానము నుచి తముగా నీయవలెనేగాని ప్రత్యుపకారమపేక్షించినచో మహాపాత కమని శాసించియుండిరి. గ్రామవిద్యాలయము లన్నియు గ్రామస్థుల సహాయ్యము మీదనే యాధారపడి యుండెను. ఉపాధిభేదము ననుసరించి పాఠశాలలు, వీధిపురాణములు, హరికథలు, మొదలగు వానిమూలమున జనుల హృదయసీమలందు జ్ఞానవృష్టిం గురిపించి సద భిప్రాయ బీజంబుల నంకురింపజేయుటయే బ్రాహ్మణ ధర్మము. భక్తి గౌరవములతో వారి దార పుత్రాది కుటుంబ భారమును వహించుట తక్కిన వారికెల్ల విధాయకము. ఎంతకాలము మనదేశీయు లందరన్యోన్య సహాయ ప్రదాయకులుగా నుండిరో, అంతవరకును హిందూజాతికొక్క ప్రఖ్యాతి పూర్వాచ్ఛిన్న ఖం

వాసులనెల్ల [illegible]
తల్లి బయల్పు[illegible]
చిన దినమునసే [illegible] పాటించు. [illegible]
[illegible] ప్రారంభ[illegible].

మన దేశ[illegible] 98538 [illegible] విద్యాలయ
ములు (Primary Schools) [illegible] 3263726 [illegible]
గలరు. [illegible] గ్రామములలో పాఠశాలలు
లేకున్నవి. [illegible] విద్య [illegible]
పాఠశాలలకైనను [illegible]
ఈ దేశ[illegible] విద్యావిషయములో [illegible] ప్రయత్నము [illegible]
స్వల్పముగా నున్నదని [illegible] మన దేశము
విద్యకొరకు 1901-02 [illegible] సంవత్సరములో [illegible] 63
లక్షల రూపాయలు [illegible] 17 లక్షలు [illegible]
ప్రభుత్వమువారు 46 [illegible]
[illegible] 12002 [illegible] విద్యాలయములు [illegible] 746
313 [illegible] 81659 [illegible] పాఠశా
లకు [illegible] 26 [illegible] మాత్రమే విద్య
[illegible], 1908 సంవత్సరము [illegible] పాఠశాలలలో
101714 మంది చదువు[illegible] జనసంఖ్యను బట్టి చూడగా మొత్త
మున ఊరికి 200 కంటె నెక్కువ మందిజనులుగల 15 వేల గ్రామ
ములందు ఏవిధమైన పాఠశాలలు లేవు. పాఠశాలలకై సం॥ 1ర 28¼ లక్ష
లగుచుండెను. ఇందు నూటికి 58 [illegible] మాత్రము సర్కారు సొమ్ము.
తక్కినది పిల్లల జీతములు మొదలగు వానివల్ల [illegible]చున్నది. తరు

వాతనీమధ్య ననేకమార్పులు గలిగినవి. ఉత్తమ విద్యనభ్యసించు వారికి జీతములు హెచ్చుచేయబడెను. పట్టపరీక్షలకు బోవువారికి నే కచిక్కులు గలవు. బోధనావిషయములలోను పరీక్షాపద్ధతులలో నెన్నియో మార్పులు గలిగినవి. వానినెల్ల నిచట విమర్శించుట యనవసరము.

పైసంగతులను బట్టి విచారింపగా మన దేశములో నిప్పుడు తగినంత విద్యాభివృద్ధి లేదు. ఉచితారంభ విద్యను నిర్బంధముగా జేయుడని శ్రీఆనరబుల్ గోపాలకృష్ణగోక్లేగారు మనసామ్రాజ్య శాసననిర్మాణసభయందు బాటుపడుచుండుట మీకెల్లరకు దెలిసియే యుండును. మనప్రభువులయిన ఆంగ్లేయుల స్వదేశమగు గ్రేటుబ్రిటన్ లోని జనసంఖ్య మనదేశపు జనసంఖ్యలో నేడవవంతున్నది. మనదేశములో విద్యకొరకు వెచ్చింపబడు ధనమునకు 22½ రెట్లధికముగా నచ్చట వెచ్చింపబడుచున్నది. అనగా దామాషాయి ప్రకారమిచటకంటె నచట రమారమి 157 రెట్లెక్కువగా విద్యనుగూర్చి ఖర్చుపెట్టుచున్నారు, సోదరులారా! ఇవియన్నియు దేశమొత్తముమీదమాట్లాడిన సంగతులు. ఇందు మనసంఘమును ప్రత్యేకముగా విడదీసిచూచినయెడల మరింత సంతాపకరము.

ఆంధ్రులలో కమ్మ, కాపు, రెడ్డి, వెలమ, యీనాలుగుజాతులలోను 3956498 జనసంఖ్యగలదు. మనరాజధానియందు బ్రాహ్మణేతరులలో విద్యనభ్యసించు బాలురు, 500014 మందిగలరు. వారి జనసంఖ్యను బట్టి విచారింపగా నూటికి ఇద్దరికంటె దక్కువమంది జదువుచున్నారు. వీరిలో మరియు 15 లక్షలకంటె నెక్కువమంది

బాలురకేమియు జదువులేక గాలిగా దిరుగుచున్నారు. పురుషులస్థితి యేయిట్లుండ నింక స్త్రీలమాట యడుగవలయునా? సంఘముగాని దేశముగాని బాగుపడవలెనన్న స్త్రీలదుస్థితిముందుగాదొలగించవలెను స్త్రీవిద్య యనర్థకమను మూఢవిశ్వాసము చాలవరకు నశించిపోయి నది. కాబట్టి మీరందరును సంఘాభివృద్ధిని గోరితిరేని బాలికాపాఠ శాలలను స్థాపించి స్త్రీలకు కనీసప్రారంభవిద్యనైన జెప్పింప వల యును. అనగా స్త్రీలు తమకుటుంబ వ్యవహార నిర్వాహణమున కవ సరమైన సామాన్యవాచ లేఖన గణితములును శరీరవైద్య నీతిశాస్త్ర ములను నభ్యసించియుండవలెను. మరియు సంగీతము, కుట్టుపని, అల్లి కపని మొదలగువానిని గూడ నేర్చియుండుట యుత్తమము.

ఇంక బాలురకన్ననో కనీసము సాధారణమగు ఇంగ్లీషు భాషాజ్ఞానము చాలును. దేశభాషను గొంచెమెక్కువగా దెలిసికొని యుండవలెను. గణితప్రకృతి శాస్త్రములను జదివి జీవనోపాధి కనువగు విద్యయొకటైన నేర్చుకొనవలయును. అందు వ్యవసాయము పశుశాస్త్రము, శిల్పకళ, వాణిజ్యశాస్త్రము ముఖ్యమైనవి.

సభాసదులారా! నాగరికతజెందిన తక్కిన జాతులతో పాటు సమానగౌరవ మొందగోరితిరేని విద్యయవసరము. కరుణాంతరంగు లగు మనప్రభుత్వమువారు గలిగించు మహాసౌఖ్యము లనుభవించి వారి యనుగ్రహమునకు పాత్రులు గాదలచితిరేని విద్యయవసరము, పలుకారణములచే దుస్థితియందున్న స్వసంఘము నుద్ధరించుకొన బూనితిరేని విద్యయవసరము. వేయేల, విద్యకొరకై మీసర్వస్వము నర్పించి ప్రభుత్వము వారి నాశ్రయించియో లేక స్వసహాయము వలనో ప్రతిగ్రామమందును పాఠశాలలనుస్థాపింపుడు ఇపుడు దేవాల

యీూది ప్రతిష్ఠాపనల కంటె నెక్కువయుసవమైన ధర్మకార్యమిది యే-ముచికట్టుదిట్టములుగల విద్యాలయములే దేవాలయములు.

మనసంఘమునందు స్వసహాయమునకే యుత్తమోద్య నభ్యసింపజాలని బీదవిద్యార్థులెందరో గలరు. అట్టివారికి సహాయప్రోత్సాహముల నొసంగవలయును, ఇట్టికార్యమునకై శాశ్వత సంఘనిధియొకటి యుండుట అగత్యము. ధనికులు సంఘాభిమానులగు వారెల్లబూని ఈపని నెరవేర్చెదరని నమ్ముచున్నాను.

వ్యవసాయము

మనకందరకును వ్యవసాయమే ముఖ్యవృత్తి - కృషిమనసంసారము ప్రధానాంగమైనది. మనకేగాక దేశమునకంతకు నాధారమైనది. కాని తక్కినవానిలో వలెనే ఈవిషయమున సంఘమునందు మనము వెనుకనే బడియున్నాము. మనముపయోగించు సాధనసామగ్రి యనేక శతాబ్దములనాటిది మనమాచరించు పద్ధతు లనేకతరముల క్రిందటివి. తక్కిన దేశములలోవలె నిచట నూతనవ్యవసాయ పద్ధతులంతత్వరగా వ్యాపింపకుండుట కనేక హేతువులుగలవు- అందుగొన్నిటిని పూనానగరములోని వ్యవసాయ కళాశాలాధ్యక్షులగు డాక్టరు మాన్ అను నతడిట్లు వ్రాయుచున్నాడు.

(1) ఈదేశములోని జరాయితీయంతయు చిన్నచిన్న భూస్వాముల చేతిలోనున్నది (2) బహుకాలమునుండి వేళ్ళు పారుకొనియున్న వర్ణభేదములచే విద్యావిషయ కోద్యమముతో వ్యవసాయకులకేమియు సంబంధములేక పోయెను- అందుచే లోకమునందు విజృంభించుచున్న నూతనవిషయజ్ఞానము వారికి అబ్బుబడలేదు. సాధారణ

ముగా సేద్యగాండ్రు పేదవాండ్రగుటచే వ్యవసాయపు ఖర్చులనే యప్పుచేసుకొనవలసి యున్నను అమెరికా మొదలగు నితర దేశము లన్నని ఇట్లుకాదు. అచ్చట వ్యవసాయదారునకు కొంచమో గొప్పయో మూలధనము గలదు. సాధారణ విద్యాజ్ఞానముండుటచే ప్రపంచమునందేమి జరిగినను వారికి తెలియకపోదు. గొప్పగొప్ప వ్యవసాయపు సంఘములుగల పరపతి ఋణసంఘములు మెండుగా గలవు. నూతన విషయమొకటి బయలుదేరినచో బట్టుదలతో నది జయప్రదమగు వరకు నెల్లరు ప్రయత్నించెదరు. ఇచ్చటి స్థితిగతులన్నియు దాదాపుగా కేవలవిరుద్ధములు. ప్రజలకు మూలధనము లేదు. సులభమైన వడ్డికి డబ్బులభించదు. రైతునకు వినాశకరమైన షరతులతో షాహుకారు పత్రములను వ్రాయించుకొని పెట్టుబడిపెట్టుచున్నను. విద్య బొత్తిగా శూన్యము. లోకజ్ఞానమునడుగ నక్కర లేదు.

వ్యవసాయాభివృద్ధికై యిప్పుడు పెద్దలతో పాటుపడవలసిన కాలము వచ్చినది. ఇంక నుపేక్షింపరాదు. జనసంఖ్య వృద్ధియగుచున్నది. భూసారము తగ్గిపోవుచున్నది. క్షామములు మెండగుచున్నవి. రైతునకు ఋణభారము దుర్భరముగానున్నది. ఆహారపదార్థము లతిప్రియముగా నున్నవి. సామాన్యజనులు కడు నిడుములం గుడుచుచున్నారు. దరిద్రము హెచ్చిన కొలదిని యెంత సులభ కార్యములైనను బహుకష్టసాధ్యము లగుచున్నవి. క్రొత్తక్రొత్త యెరువులు, అపూర్వమైన సాధనములు, నూతనమైన విత్తనములు, అభివృద్ధికరమగు పంటలు, ఇన్ని దేశము లందును గలవు. వీనినెల్ల మన దేశములోగూడ వ్యాపింపజేయవలెను.

ఈ యేడుమన రాజధాని యందు సెప్టెంబరు నెలా
లోపుగా రయితు వారి భూములలో ౯౧౦౨౯౦౦ యకరము
వరిపైరు పెట్టబడెను. నిరుటికంటె నూటికి ౨ యకరములు.
తగ్గిపోయినది. కొన్ని ప్రదేశములందు హెచ్చినను ముఖ్యము
కృష్ణా గంజాము జిల్లాలలో తగ్గినది. ప్రత్తి ౮౫౮౮౦౦ యకరము
గడచిన సంవత్సరముకంటె నూటికి ౨౦ వృద్ధియైనది. ము
ముగా గుంటూరు మధుర జిల్లాలలో హెచ్చువయైనది. నువ్వు
383200 యకరములు గడచిన సాలుకంటె నూటికి ౨౨ వా॥
పోయినది. వేరుశనగ ౧౬౮౧౦౦ యకరములు. నిరుటికంటెను
౧౬ వా॥ తగ్గినది. ఇది యిసుక ప్రదేశములందు చక్కగా ఫలించు
దీనిసంగతి తెలియక మనజిల్లాలలో దీనింతగా పైరుపెట్టుటలే
ఇది ఉత్తర దక్షిణార్కాడు చెంగల్పట్టు జిల్లాలలో ఎక్కువ
నున్నది. ఇట్టి క్రొత్తపంట లనేకము గలవు. వానినన్నిటి మన
దగు మార్పులతో పైరుచేయ నలయును.

పరిశ్రమలు.

మన దేశపు ప్రాచీనహస్తకళానైపుణ్యమును వస్తునిర్మాణ
కచతుర్యమును విదేశవ్యాపారములు నశింపజేయుచున్నవి. గతించి
యౌన్నత్యమునుగూర్చి కాలహరణము చేయుట ...
తులమాత్రము సంగ్రహముగా నివిచేసెదను. అన్యదేశములందు
స్త్రీపురుషాదులు ధనమార్జింతురు. మనదేశమందు ...
కొన్ని యాకుటుంబములోనున్న ... దాదాపు మంది ...
చున్నారు. ఇంతేయుగాక ... సోమరులైన
పారంపర్యముగా యాచనావృత్తిని నమ్ముకొని జీవించు ...

సంఖ్య యపారముగానున్నది. పరిపూర్ణవిద్యాజ్ఞానములేక మనలో కొందరు పడుచు వాండ్రిప్పుడు కాయకష్టముయొక్క గౌరవమును గుర్తింపజాలక సుకుమారులగుచున్నారు. దమపనులను దాము జేసికొనుటయే తప్పుగాభావించి దురభిమాను లెందరోగలరు. ఇందు కు నిదర్శనము:—తమపొలములను స్వంతముగా వ్యవసాయము చేసి కొనక కట్టుబడులకిచ్చి కిరాయి పెత్తనములు చేయువారినెందరిని మనము జూచుచున్నాము. ఈదురభ్యాసములచే నాదాయమునకే గాక ఆరో గ్యమునకుగూడ గొప్పనష్టమువాటిల్లు చున్నది. మనకూలిపని వాం డ్రకుగూడ సంవత్సరమునకు 6 మాసములుమాత్రమే పనిదొరకు చున్నది.

విదేశవస్తువులు దేశమునకు విజృంభించుచుండుటకు కొన్నిమార్గము గలవు. దేశసేవాభిమానముగల ప్రతివాడును స్వదేశవస్తువులనే వాడుకొనునట్లు దీక్షవహింపవలెను. అందును వస్త్రములు ప్రధానమైనవి. మనసంఘమునందు విదేశవస్త్రములు వాడువారి మిక్కిలియున్నారు. ... రమి 10 మంది యుండుదురు. తక్కినవ్యవసాయదారులు ... భాగముప్రజ్ఞలు స్వదేశవస్త్రములనే నేయుటకు ధరించుచున్నా రు. ఇదివరకు ... రాజకీయ విషయములో ... సఫలత్వంబు ... ఇంతలో ప్రభుత్వమువారుగూడ దీని నామోదించిరి. మనగవర్నరు లార్డు ప్రభుత్వమువారును జనానురంజకు డగు మన జిల్లాకలెక్టరు స్టాటుకారగారును దీనికిసమ్మతించిరని విని యున్నాము. కావున మనలో నెవరును దీనికిభయపడనక్కరలేదు. విష యనిర్ధారణ సంఘమువారు దీనింగూర్చి యొక తీర్మానమును గావిం

టునని నమ్ముచున్నాను.

పరపతిసంఘములు,

మనవ్యవసాయము, వర్తకము, పరిశ్రమలు దమలో పెంపొంద నుండుటకు గారణమేమైయుండును? జనసామాన్యముయొక్క నిరు పేదతనమే ఎకరము 1కి వేలురూపాయల [illegible] లెక్కవేసికొనిన యె డలమనమందరమును నష్టపడువారమే, కాని మనదాయవ్యయములను సరిగా లెక్కచూచుకొనినచో మనదారిద్ర్యము బయటపడును- [illegible]గా ఋణములేని రైతులు [illegible] కొంతమందిగలరో లెక్కింపుడు పాపాలు [illegible] సును బీల్చుచున్నది.

హిందూదేశపు కృషీవలులను రైతులను పెట్టుబడిసా మ్ముకు చాలవాడ్డీ [illegible] తెచ్చుకొని కష్టపడి పండించిన పంటలను తయారుచేసిన వస్తువులను [illegible] చౌకగా విక్రయించుచున్నారు. నేవ్యదారులే మక్కువకొని సరుకులను, విత్తనములను, పెంటను, వ్యవసా యపరికరములనుగూడ నమ్ముకొన్నవారలై యున్నారు అవి నష్టపో యినపుడు, వారి [illegible] తెలిసియున్నది- [illegible] పెట్టుబడి [illegible] చేతనకు మామూలుగా పెట్టుబడి [illegible] మునుపాటుకారు చెట్టబట్టెను. రైతు యొక్క [illegible] నసరమే పాడు [illegible] అందుచే సమయమునకని పెట్టి ఆతడు [illegible] మందారని [illegible]కొనును. దారుణమైనవడ్డీకట్టి [illegible]కులిచ్చును. [illegible] పెట్టడగును. దుర్భరమై కష్టకర ములైన [illegible] తేలుచు [illegible] పంటపండించు చున్నారు. ఇంతలో పంటకోతకు తయారగునప్పుడే సర్కారు

[illegible]న్న చెల్లించవలసిన మొదటి వాయిదా [illegible] కోతలగునప్పటికి రెండవ వస్తువుకు [illegible] బజారుధరలు చురుకుగనుండి కా లు చెల్లి [illegible] తక్కువ [illegible] వెన్నదన్ని బ త్తుడు చేయును. ఈ కారణముల చే [illegible] సాహుకారు పాదము లుబట్టి, ఎంతవచ్చిన [illegible] తేచాలునని ధనమునిచ్చు [illegible] పరిస్థితులను కల్పించుచున్నవి.

నాల [illegible] 6 సంవత్సరములనుం డి [illegible] ప్రభుత్వమువారి సహాయమును సంగ్ర హించిరి- ఆది [illegible] సంఘముల శాసనము [illegible] ప్రకారము గ్రామ మందును ప్రముఖు లెల్ల నొక సంఘముగా గూడి దానికట్టుబడికట్టుబడుల కుబడి పని జేసికొనిన యెడల తక్కువ వడ్డీకి ధనము లభించును, వ్యవ సాయదారుని యభివృద్ధికి [illegible] ఋణభారము చే నణగిపో వుచున్న [illegible] ఉత్సాహము అన్యోన్యసహాయమును కాటని దేశాభి[illegible]. కాని సాహుకారులపాలిటి [illegible] వేసి [illegible] ప్రయోజనము [illegible] జనసామాన్యుల హృదయములు [illegible] విద్యావంతులకు. కొన్ని రాష్ట్రములందు [illegible] చేసి నవారు [illegible] గూడనుపయోగించుచున్నవి. గడచిన 5, 6 సంవత్సర ములనుండియు [illegible] మిక్కిలి కృషి సల్పుచున్నందుకు దొరత నము వారికి మన మెంతయు కృతజ్ఞులము మన రాజధానియందు 1908 సం. లో 80 సంఘములుగలవు అవి క్రమక్రమముగా నభివృద్ధిజెందుచు న్నవి. మీమీ గ్రామములయందు విద్యాలయములను స్థాపించుకొని దానిమూలధనము నిట్టిసంఘములందు వేసికొనినయెడల మీకది రెండు ప్రయోజనములను గావించును, మీరీ విషయమై నాకంటె నెక్కువ యనుభవజ్ఞులయిన వారివలన నిపుడనేక సంగతులను దెలిసికొనగలరు

పంచాయితీసభలు.

నేను మనమిచట విమర్శించు విషయములన్నిటిలోను మన సంఘమునకు ప్రత్యేకముగా బ్రసిద్ధికెక్కిన అంశమొకటిగలదు. సాంఘిక సోదరులారా! మనలో నైకమత్యము జచ్చి అతఃకలహములు హెచ్చి మూఢత్వము ప్రబలుటచేతనే యిట్టివాని కాస్పదమగుచున్నది. మనసొమ్మంతయు వమ్మాయిపోవుచున్నది. గౌరవముగడ్డలయిపోవుచున్నది. స్వల్పవిషయములకుగూడ న్యాయసభలకెక్కి సర్వవిధముల భ్రష్టులమై పోవుచున్నాము. ఇదిగాక న్యాయవాదుల దగ్గరమనము పొందుచున్న మర్యాద, పూటకూలి బసలో మనము గుడుచు భోజనసౌఖ్యము, దమకందరకును తెలియనిదికాదు. ఈవ్యాజ్యముల వృద్ధికి కేవలము మనబుద్ధిహీనతయే ముఖ్యకారణముగాదు. కొన్ని చట్టముల స్వభావము గూడనిందు కనుకూలముగా నేయున్నది. కొందరు న్యాయవాదుల దుస్సలహాలింపుకు దోహదముచున్నవి. అందుచేతనే నానాటికీ న్యాయవాది పదవియొక్క గౌరవము నశించి నేటి బీరకాయవలె నగుచున్నది.

ఈయేడు మన రాజధానిలో దాఖలయియున్న సివిలువ్యాజ్యములు 424784 నిరుటికంటె 22999 యెక్కువగానున్నవి. న్యాయస్థానములుగూడ వృద్ధిజేయబడినవి. 12984 వ్యాజ్యములు హైకోర్టునకు అప్పీలుచేయబడినవి. సివిలుకోర్టులవలన దొరతనమువారికి 77లక్షల 43 వేలరూపాయలు రాబడివచ్చెను 230 కంటె నెక్కువ మందికి క్రొత్తగా ప్లీడరు పట్టాలిచ్చిరి. స్టాంపులక్టుక్రింద దొరతనమువారికి 42 లక్షల 53 వేలరూపాయలును కోర్టుఫీసు ఆక్టుక్రింద 72 లక్షల 37 వేలును రాబడివచ్చెను. నిరుటికంటె 6 లక్షల 63 వేలెక్కువయ్యెను. అన్ని

ఖర్చులుపోగా దొరతనమువారికి సుంకమూలముగా వచ్చిన నికరాదాయము 111 లక్షల 7 వేలు. ఇందుమన కృష్ణాజిల్లాలో 6 లక్షల 4 వేలు. మన ఉత్తరసర్కారులలోని కెల్లమన జిల్లాయే యీవిషయమందు మొదటిది.

దొరతనమువారిప్పట్లోనే పంచాయితీపద్ధతుల నేర్పరచి గ్రామ వ్యవహారములను దీర్మానింప జూచుచున్నారు ఇదిమనకు గొంత మేలొనగూర్పవచ్చును. వీనిని జనానురంజకముగా జేయు భారము గ్రామస్థులపై నున్నది వీనియందలి సభికులు ద్వేషము విడిచి న్యాయదృష్టితో దైవము ముఖముజూచి ధర్మమార్గము నవలంబించనచో బ్రజలకువీనిపై విశ్వాసము హెచ్చును.

కన్యాశుల్క వరశుల్కములు.

ఈక్రింద జెప్పబోవు సంగతులించుక కఠినముగా దోచిన యెడల దయతో మన్నింపుడు. నరమాంస వర్తకమునకును వీనికిని యంతగా భేదమునాకు గన్పించుటలేదు.- కన్యాశుల్కము మన సంఘమునందు లేదనియే చెప్పవచ్చును. బ్రాహ్మణ్యాది వర్ణములలో నీఘోరదురాచార మెక్కువగా వ్యాపించియున్నది.- ఎచ్చటను దీనికి నీచతయేగాని గౌరవము లేదు గతిలేని బీదవాండ్రే యాచారము నవలంబించుటయే దీనికి గారణము. ఇంక వరశుల్కమందరిలోను హెచ్చుచున్నది. విద్యావంతులును ధనవంతులు నాచరించుటచే దీనికి గౌరవము గలిగినది. అనాగరికత కాలమందు పశ్చిమదేశములలో బానిస వర్తకముండెను. ఇరువదియవ శతాబ్దమునందు వరశుల్కమను పేరిట బానిసత్వమీ దేశములో

వ్యాపించి యుండుటమిక్కిలి లజ్జాకరము. దీనిఫలితము లనేకములు గలవు. మనము సులభముగా గ్రహింప జాలకున్నాము. మొట్టమొదట సంసారము గుల్లయగును. తగిన సంబంధములు తప్పిపోవునని. కొందరపుడె అతిబాల్య వివాహములను చేయవలసి వచ్చుచున్నది, గుణవివక్షత లేకపోవుటచే సద్వాదాంపత్యము లభించుట లేదు. తరువాత వీని వ్యవసాయము లన్నింటిని అనుభవించకతీరదు భోగము మేళములు మొదలయిన దుర్వ్యయము లెన్నియోగావించి కుటుంబములను గుల్చుకొను చున్నాము: ఎంతధనికుడైనను తన కుమారునికి దగినసంతబేరము వచ్చినసేగాని వివాహము చేయడు కట్నములకొరకై పీటలమీది లగ్నములెన్నియో దప్పిపోయెను. ధనవిహీనులు కార్యాతురతచే వ్రాసియిచ్చిన పత్రము లెన్నియో వివాదగ్రస్తములయి యున్నవి, అయ్యో! భరతఖండమున కెట్టిదుస్థితి సంప్రాప్తమైనది? వైవాహిక పవిత్రత అంతయు పాడైపోయినది.

అతిబాల్య వివాహములు.

ఇంకనతిబాల్య వివాహములు సంగతి యాలోచింతము. మన సాంఘిక హీనతకిది తల్లివేరు. మనలో సదాచార మనాదిసిద్ధము యనవలెగాదు. బుద్ధిపూర్వకముగా తెచ్చిపెట్టుకొను సంకెలము. మనకిది దురాచారముగా నుండగందుకు మనపెద్దలకు పదివేల నమస్కారములు. అదేమి ప్రారబ్ధమోగాని సదాచారములు పట్టుబడకున్నవి. దురాచారములు వదలి పోకున్నవి. రజస్వలానంతర వివాహములు మనసంఘమందు నేటికిని గలవు. అతిబాల్య వివాహములచే స్త్రీ పునర్వివాహముల కెక్కువ యగత్యము గలుగునను సంగతియెల్లరకును విదితమేగదా? దీని నాచరించుటకు మాత్రము మనసంఘ

ములుగాని మన శాస్త్రములుగాని యొప్పుకొనవు- కాని అతిబాల్య
వివాహాది దురాచారములను దెచ్చిపెట్టుకొను నపుడు సంఘములు
నిర్జీవమగును, శాస్త్రములు నూరెత్తవు కాన అడుసు ద్రొక్కనేల
కాలుగడుగ నేల? మొట్టమొదటనే వీనిలైనంతవరకు జాగ్రతగానుండ
రాదా? మనలో గొందరిప్పుడిప్పుడే యీ దుష్టాచారమున కలవడు
చున్నారు- ఇదిమన భవిష్యత్సంతతి యొక్క శరీరబుద్ధిసత్వ బలక్షీణ
తలకు గారణమగును- నిజమైన దాంపత్యానురాగము నశించును.
విద్యాభివృద్ధికి భంగము గలిగించి "వివాహో విద్యానాశాయ"
అనులోకోక్తిని ధృవపరచుచున్నది. కాబట్టి యిప్పటికైనను తెలివి
తెచ్చుకొని యీ దురాచారముల నారంభదశలోనే యణగద్రొ
క్కుట శ్రేయస్కరము- అశ్రద్ధ వహించినయెడల గోటితో ద్రుంచి
వేయుదానికి గొడ్డలి దేవలసి వచ్చును-

గ్రామ పారిశుధ్యము.

మానవున కారోగ్యమును మించిన మహాభాగ్యము వేరొ
కటిలేదు. శౌచమిందుకు ప్రధానమైనది. మనము లోనికి బీల్చు
కొను వాయువు, నాహారములు ద్రాగునీరు, ధరించు వస్త్రములు
నెంత పరిశుభ్రముగా నుండునో మన యారోగ్యమంత చక్కగా
నుండును. మన యజాగ్రతవలన నీపల్లెటూళ్లలో ననారోగ్యకరమగు
పనులనేకము జరుగుచున్నవి. గృహములను శుభ్రముగా నుంచు
కొనవలెను. పాటిమట్టికొరకు పెద్దపెద్ద గోతులనుదీసి యందు
కశ్మల పదార్థమును మురుగనీయరాదు, పేడకుప్పలు, మరుగుదొడ్లు
గ్రామ మధ్యమందుండరాదు. ఊరికి దగ్గరనుండు నీటిలో గోగులు

మొదలగువాని నూరవేసి దుర్గంధమును బుట్టించరాదు మ
ద్రాసు చెరువులలో బట్టలుదుకుట, పసువులనుగోలుట, స
చేయుట అట్లు....పుట మొదలయినవి సనారోగ్య కరములు.
...ములు వీలైనంతవరకు దూరముందుంచుట మంచిది.
గ్రామక్షేమముస్కై మనము జేసికొనదగిన కార్యము లనేక
మ్నవి, అందుకు ముఖ్యముగా ప్రతియూరనొక గ్రామసంఘ
వలయును. గ్రామస్తులందరును సభ్యులుగా నుండవచ్చును
జేయసలసిన కార్యములు గ్రామములో బురద లేకుండా యిస
గాని కంకరతోగాని రోడ్లువేయించు కొనుట దీపములు బెట్టి
బీదవాండ్రకు ఔషధదానము జేయుట.

ప్రతి వ్యవసాయదారుడును వార్తాపత్రికలను జదువ
లేనిచో నతడు కన్నులుగల యంధుడే. లోకమంతయు పత్రి
కుని యెదుట గాన్పించుచుండును. వార్తాపత్రికాభి వృద్ధియే
యభివృద్ధి. వానికి ప్రోత్సాహము జేయుట మన విధాయకమ
నొకటి.

మిత్రులారా! ఒక్క కడపటి మనవి. ఇప్పటికే చాల కా
మైనది. నాయీ దీర్ఘోపన్యాసముతో మిమ్మింతసేపు గూర్చుం
నందుకు దయతో మన్నింపుడు. ఇకమనము కార్యోన్ముఖుల
యుచితమని మనవి జేయుచు నింతట విరమించుచున్నాను.